10 YEAR ANNIVERSARY 2014 - 2024

పెన్ పవర్

ఉత్తరాంధ్ర

శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం । అనకాపల్లి। అల్లూరి జిల్లా




## పరవాడ ఇండస్ట్రియల్ పార్కులో

# అనాధికార బొగ్గు వ్యాపారం

కొమ్ము కాస్తున్న వైసీపీ నుండి టిడిపిలోకి వచ్చిన ఓ కీలక నేత.

మామూళ్ల మత్తులో ఏపీఐఐసీ,ఐలా ఉన్నతాధికారులు!







**పరవాడ (పెన్ పవర్) సెప్టెంబర్ 16**

అనకాపల్లి జిల్లా, పరవాడ మండలం, ఈ బోనంగి రెవెన్యూ పరిధిలో ఉన్న ఇండస్ట్రియల్ పార్కు అనధికార వ్యాపారాలకు అడ్డాగా మారింది. ఇక్కడ కొన్ని మాసాలుగా బొగ్గు అక్రమ వ్యాపారం యదేచ్ఛగా కొనసాగుతుంది. ఇటీవల వైసిపి నుండి టిడిపికి లోకి వచ్చిన ఓ కీలక నేతకు సంబంధించిన ప్లాట్లో బొగ్గు అక్రమ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలు గా సాగిపోతుంది. అడ్డుకోవలసిన ఏపీఐఐసీ,ఐలా ఉన్నతాధికారులు మామూళ్ల మత్తులో జోగుతున్నారు. వాస్తవానికి ఇండస్ట్రియల్ పార్కులో ప్లాట్లు తీసుకున్న యజమానులు పరిశ్రమలు నెలకొలపాలి. కానీ ప్లాట్లు కొనుగోలు చేసిన యజమానులు చౌకగా పారిశ్రామిక ప్లాట్లను దక్కించుకొని వాటిలో పరిశ్రమలను నెలకొల్పకుండా ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నారు. దీనికి తోడు ఆ ప్లాట్లలో అనాధికార బొగ్గు వ్యాపారాలకు కేంద్రాలుగా మార్చుతున్నారు. పరిశ్రమలను నెలకొల్పుతామని కొనుగోలు చేసిన కొంతమంది బడా రాజకీయ నాయకులు పరిశ్రమలు నెలకొల్పకుండా పారిశ్రామిక ప్లాట్లు దక్కించుకోవడం వెనక భారీగా సొమ్ములు చేతులు మారాయి అనే ఆరోపణలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. పరవాడ ఇండస్ట్రియల్ పార్కులో ఇటీవల వైసిపి నుండి టిడిపిలోకి వచ్చిన ఓ రాజకీయ నాయకునికి సుమారు 147,148,149,150,85 నంబర్లతో కూడిన 5 ప్లాట్లు ఉన్నాయి. ఈ ప్లాట్లు యొక్క మొత్తం విస్తీర్ణం రెండున్నర ఎకరాల పైన ఉంటుంది.

ఏ ఒక్క ఫ్లాట్ లో కూడా పరిశ్రమను నెలకొల్ప లేదు. ఏపీఐఐసీ,ఐల ఉన్నతాధికారులను లోబర్చుకొని కొనుగోలు చేసిన ప్లాట్లలో గుట్టు చప్పుడు కాకుండా బొగ్గు అనాధకర వ్యాపారాలు చేసేవారికి లీజుకు ఇస్తూ లక్షల్లో సొమ్ములు వెనకేసుకుంటున్నారు. స్థానిక ఐల అధికారుల నుండి ఏపీఐఐసీ ఉన్నతాధికారుల వరకు ఈ ప్లాట్లలో జరిగే అనాధకార వ్యాపారాల్లో వాటాలు ఉన్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పరవాడ ఇండస్ట్రియల్ పార్కులో గత కొన్ని సంవత్సరాలుగా జరుగుతున్న అనదికార బొగ్గు వ్యాపారాలపై జిల్లా కలెక్టర్ విచారణ జరపాలని స్థానికులు కోరుతున్నారు. పరిశ్రమలను నెలకొల్పుతామని రైతుల నుండి భూములు ప్రభుత్వం కనుగోలు చేసి పరిశ్రమలను ఏర్పాటు చేయకుండా ప్రభుత్వాన్ని మోసం చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, కాళీ ప్లాట్ లను డీనోట్ ఫై చేసి పరిశ్రమలు ఏర్పాటు చేయాలనుకునే వారికి కేటాయించాలని స్థానికులు కోరుతున్నారు. లేనిపక్షంలో పరవాడ ఇండస్ట్రియల్ పార్కులో జరిగే అక్రమ వ్యాపారాలపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకు వెళ్లడానికి పరిశ్రమల కోసం భూములిచ్చిన స్థానిక రైతులు సిద్ధమవుతున్నారు .

## ప్రవేట్ భవనానికి

# అనధికార విద్యుత్ సరఫరా

మానవ(ల)తా "విలువ"లకు విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ పెద్దపేట

ప్రభుత్వ గ్రీన్ బెల్ట్ స్థలంలో ప్రైవేట్ భవన విద్యుత్ ట్రాన్సుర్మర్

విద్యుత్ శాఖ తీరు పై తీవ్ర విమర్శలు విద్యుత్ శాఖ ఖజానాకు గండి





**విశాఖ తూర్పు పెన్ పవర్ సెప్టెంబర్ 16**

విశాఖ తూర్పు నియోజకవర్గం ఆరిలోవ విద్యుత్ శాఖ సబ్ స్టేషన్ పరిధి లో 13వ వార్డు జై భీమ్ నగర్ లో నిర్మించిన ప్రైవేటు భవనానికి విద్యుత్ సరఫరా చేయడంలో అతి ఉత్సాహం కనపరిచిన అసిస్టెంట్ ఇంజనీర్. వివరాల్లోకెళ్తే 13వ వార్డు జై భీమ్ నగర్ సచివాలయం మూడు పరిధి లో నిర్మించిన జి ప్లస్ నాలుగు అంతస్తుల భవనం లొ పై అంతస్తులకు ఎటువంటి వసతులు కల్పించకూడదని అధికారులు సిబ్బందికి ఆదేశాలు జారీ చేసారు. ఒకసారి అనధికార నిర్మాణన్ని కూల్చివేసిన తరువాత జీవీఎంసీ అధికారులు సహకారంతో పునర్నిర్మానం చేపట్టారు. పలు పత్రికలలో ప్రచురితమైనప్పటికీ అదనపు అంతస్తు భవనాన్ని పూర్తి చేశారు. ఇది ఇలా ఉండగా ఆ భవనానికి సెట్ బేక్స్ లేని కారణంగా ఆ భవనానికి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ నిర్మించడానికి స్థలం లేని కారణంగా ప్రభుత్వ గ్రీన్ బెల్ట్ స్థలములో ఒక స్తంభంపై ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుచేసి రోడ్డు మధ్యలోత్రవ్వి విద్యుత్ కేబుల్ ను విద్యుత్ సిబ్బంది. ఏ ఈ ఆదేశాలతో నిబంధనలకు విరుద్ధంగా భవనానికి అనుసంధానం చేశారు. ఈ విషయమే పెన్ పవర్ ఏఈని సంప్రదించగా పొంతన లేని సమాధానాలు చెప్పి మానవతా దృక్పథంతో ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసినట్టు ఏ ఈ చెప్పారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న వారిపై అధికారులు చర్యలు చేపట్టాలని, అనధికారంగా నిర్మించిన ట్రాన్స్ఫార్మర్లు తొలగించి ప్రవేట్ వ్యక్తుల నిర్మాణ సముదాయంలో ఏర్పాటు చేయాలని రోడ్డు మీద ఉన్న కేబుల్ తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.అవగాహన లేని సిబ్బంది, జీవీఎంసీ అధికారులు ఇప్పటివరకు ఆ భవనంపై ఎందుకు చర్యలు చేపట్టలేదని, పత్రికలలో వస్తున్న వార్తలకు ఎందుకు స్పందించరని ప్రభుత్వ ఆదాయాన్ని గండు కొడుతున్న వారిపై చర్యలు చేపటాలని, విద్యుత్ శాఖలో జరుగుతున్న అవినీతిపై ఎంక్వయిరీ చేసి అనుమతులు ఇచ్చిన వారిపై చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఇలాంటి సంఘటనలు పూర్తి వివరాలతో త్వరలో మీ ముందుకు...




## ప్రాణాన్ని తీసుకురాలేం.. కానీ మీకు జరిగిన

# నష్టాన్ని భర్తీ చేయడానికి కృషి చేస్తాం

చట్రాపల్లి గ్రామాన్ని సందర్శించిన జనసేన పార్టీ నాయకులు వంపూరు గంగులయ్య

చట్రాపల్లి బాధితులతో కలిసి భోజనం చేసిన జనసేన పార్టీ నాయకులు













**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, సెప్టెంబర్ 16**

అల్లూరి సీతారామరాజు జిల్లాలో గాలికొండ పంచాయితీ చట్రాపల్లి గ్రామంలో ఈనెల ఎనిమిదవ తారీకు ఆదివారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి కొండచరియాలు విరిగిపడి ప్రాణ నష్టం ఆస్తి నష్టం గ్రామంలో సంభవించింది.పలు కుటుంబాల ప్రజలు ఇల్లు, పశువులు, ఇంటిలో ఉన్న సమస్తాన్ని కోల్పోయారు. కొండచరియాలు విరిగిపడి తీవ్రంగా నష్టపోయిన బాధిత కుటుంబాలను పరామర్శించడానికి జనసేన పార్టీ అరకు పార్లమెంట్, పాడేరు అసెంబ్లీ ఇన్చార్జ్ డాక్టర్ వంపురి గంగులయ్య సోమవారం చట్రాపల్లి గ్రామానికి వచ్చి బాధిత కుటుంబాలను పరామర్శించారు.నష్టం జరిగిన తీరును పరిశీలించి తీవ్ర విచారాన్ని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాణాన్ని అయితే తీసుకురాలేము కానీ చట్రాపల్లి బాధితులకు జరిగిన నష్టాన్ని భర్తీ చేయటానికి కృషి చేస్తామని అన్నారు. ఇంతటి విచారకర సంఘటన జరగటం దిగ్భ్రాంతి కలిగిస్తుందని, కొన్ని కుటుంబాలు సర్వస్వాన్ని కోల్పోవటం చాలా ఆవేదనను కలిగిస్తుందని అన్నారు. గ్రామంలో పర్యటించిన గంగులయ్య నిర్వాసితులకు దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం బాధితులకు భోజనాలు ఏర్పాటు చేసి వారితో కలిసి భోజనాలు చేయడం జరిగింది. ఈ విపత్కర పరిస్థితిని గురించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకొని వెళ్లి శాశ్వత పరిష్కారం లభించేలా చర్యలు తీసుకుంటామని నిర్వాసితులు నిబ్బరంగా ఉండాలని ధైర్యం చెప్పారు.మీరు బాధితులకు శాశ్వత గృహాలు నష్టపరిహారం గురించి జనసేన పార్టీ తరఫున ప్రభుత్వానికి నివేదిక అందించటం జరుగుతుందని తెలిపారు.అనంతరం చట్రాపల్లి గ్రామస్తులతో మాట్లాడి వారిని ఓదార్చారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ వర్కింగ్ కమిటీ ఆర్గనైజింగ్ నెంబర్ గొర్లె వీర వెంకట్, జిల్లా కార్యదర్శి ఉల్లి సీతారాం,మండల జనసేన పార్టీ అధ్యక్షుడు కొయ్యం బాలరాజు,జనసేన పార్టీ కార్యవర్గ సభ్యులు తంగుల రమేష్, పాడేరు ఐటి ఇంచార్జ్ సాలేబు అశోక్,మండల జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి పొత్తూరు విష్ణుమూర్తి, మండల సోషల్ మీడియా కన్వీనర్ కొయ్యం సిద్దు, జనసేన పార్టీ నాయకులు పాంగి శివాజీ, చింతపల్లి ఉపాధ్యక్షుడు కిముడు కృష్ణమూర్తి, నాయకులు గాజుల శ్రీను,గడుతూరి పరమేష్,నాడేలా సత్య రావు,మొట్టడం వెంకట్, గుండ్ల రఘువంశి, ఇతర జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యుద్ధ ప్రాతిపదికన చోడిరాయి

# బ్రిడ్జ్ అప్రోచ్ వర్క్

గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు








**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, సెప్టెంబర్ 16**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలోని గుమ్మిరేవుల గ్రామపంచాయతీ పరిధిలో చోడిరాయి బ్రిడ్జి అప్రోచ్ పనులను అల్లూరి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చేయించడం జరిగిందని గుమ్మిరేవుల గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు తెలిపారు.ఈ బ్రిడ్జి వద్ద అప్రోచ్ కొట్టుకుపోవడం తో ఈ ప్రాంతంలో రవాణా వ్యవస్థ స్తంభించిపోయింది దారకొండ ప్రాంతం నుండి గుమ్మరేవుల మీదుగా రాజమండ్రి ప్రాంతానికి రంపచోడవరం ప్రాంతానికి వెళ్లడానికి ఈ ప్రాంతీయ లకు ఇదే మార్గం అయితే చోడిరాయి మాదిగ మల్లు గ్రామాల లో బ్రిడ్జిలు కొట్టుకుపోవడంతో రవాణా వ్యవస్థ స్తంభించిపోయింది. దీంతో ఈ ప్రాంత రవాణా వ్యవస్థ సక్రమంగా నిర్వహించడానికి వెంటనే బ్రిడ్జిల దగ్గర అప్రోచ్ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని అల్లూరి జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు.దీంతో దారకొండ గుమ్మరేవుల గ్రామపంచాయతీల కార్యదర్శి శ్రీనివాసరావు పి ఆర్ డి ఈ కళ్యాణ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ అప్రోచ్ రోడ్డు నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేయించారు.కాగా దారకొండ గుమ్మిరేవుల గ్రామపంచాయతీ పరిధిలోని అన్ని గ్రామాలలోనూ పూర్తిస్థాయి శానిటేషన్ కార్యక్రమాన్ని కార్యదర్శి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. అలాగే చీడిగుంట తోకరాయి కమ్మరి తోట గ్రామాలలో మంచినీటి బోర్లను మరమ్మత్తులు నిర్వహించి రక్షిత మంచినీటి పథకాల పైపులైన్ల మరమ్మత్తు కూడా చేయించడం జరిగింది. యుద్ధ ప్రాతిపదికన ఈ కార్యక్రమాలను గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహించడం జరిగిందని పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు తెలిపారు కాగా ఈ కార్యక్రమంలో గుమ్మిరేవుల సర్పంచ్ ఎం.కమలమ్మ ఉప సర్పంచ్ వెంకటరమణ,ఎక్స్ సర్పంచ్ బాబురావు మార్క్ రాజు దారకొండ పంచాయతీ సర్పంచ్ నడిగట్ల రాజు దారకొండ ఎంపీటీసీ మాడి రామన్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ముంచంగిపుట్టు మండలంలో ఘనంగా వినాయకుని నిమజ్జన వేడుకలు

## లడ్డు ప్రసాదం వేలం పాటలో పోటీపడి దక్కించుకున్న భక్తులు







**ముంచంగిపుట్టు, పెన్ పవర్, సెప్టెంబర్ 16.**

మండల పరిధిలో గల గ్రామాలలో వినాయకుని నిమజ్జనాలు, లడ్డు పాటలు ఘనంగా జరిగాయి. ముంచంగిపుట్టు మండల కేంద్రంతో పాటు సుజన కోట, కుమ్మరి పుట్టు గ్రామాలలో గత ఏడు రోజులుగా ప్రత్యేక పూజలు అందుకున్న వినాయకుని నిమజ్జన ఊరేగింపులో భాగంగా లడ్డూ ప్రసాదాన్ని లడ్డూ వేలం పాటలో సుజనకోట పంచాయితీ వైఎస్ఆర్సిపి ఎంపీటీసీ సభ్యురాలు మజ్జి సుబ్బలక్ష్మి, దామోదరం దంపతులు కైవాసం చేసుకున్నారు. మండల కేంద్రంలో అల్లూరి యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన లడ్డు వేలం పాట 26,400 రూపాయలు, పాత సుజనకోట లడ్డు వేలం పాట 5016 రూపాయలు, కుమ్మరిపుట్టు లడ్డు వేలం పాట 1016 రూపాయలతో లడ్డు ప్రసాదాన్ని ఎంపిటిసి దంపతులు కైవాసం చేసుకున్నారు. ముంచంగిపుట్టు అల్లూరి యూత్ ఆధ్వర్యంలో డాన్స్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. మండలంలో గల మజ్జిగూడ, బోడీపుట్టు, జంగంసరియ మూడు గ్రామాల ప్రజలు ఉమ్మడిగా వినాయక చవితి నవరాత్రులు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ నిమజ్జన లడ్డు వేలంపాటలో సుజనకోట గ్రామానికి చెందిన మండి శ్రావణ్ కుమార్ లడ్డుపాట ప్రసాదాని 26 వేల రూపాయలకు కైవసం చేసుకున్నారు. మూడు గ్రామాల ప్రజలు సోమవారం మండల కేంద్రం మీదుగా తెచ్చి భారీ ఊరేగింపుతో వైభవంగా సుజనకోట మత్స్యగెడ్డలో నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వినాయక ఉత్సవ కమిటీ అల్లూరి యూత్ సభ్యులు గంపరాయి కృష్ణ, సమరెడ్డి గణపతి, అడికట్టియా కిరణ్, ఉదయ్ కుమార్, శ్రీను లతోపాటు బలరాం, సీతారాం, అర్జున్, చిన్నిబాబు, బుల్లిబాబు, గాసిరం, గోపాల్, హరిబాబు నారాయణ, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

### గూడెం కొత్తవీధిలో ఘనంగా వినాయకుని నిమజ్జన కార్యక్రమం

## భజనలు,దింశా ఆటలతో కోలాహాలంగా వినాయకుని ఊరేగింపు








**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, సెప్టెంబర్ 16**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలంలోని గూడెం గ్రామంలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటుచేసిన వినాయకుని తొమ్మిది రోజుల ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో పూజించి గూడెం గ్రామస్తులు ఘనంగా వినాయకుని ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు.గూడెం గ్రామానికి చెందిన వినాయక యూత్ ఆధ్వర్యంలో వినాయక చవితి పండగ రోజు నుండి తొమ్మిది రోజులపాటు వినాయకునికి అత్యంత భక్తి శ్రద్ధలతో గ్రామస్తులు పూజలు భజనలు ఆటపాటలు నిర్వహించి సోమవారం వినాయకుని అణుపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గూడెం వినాయక యూత్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున బాణాసంచా కాల్చి కోలాటం, దింసా,భజనలు వంటి సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసి అత్యంత ఘనంగా గూడెం గ్రామం నుండి గూడెం సెంటర్,పూజారిపాకలు గ్రామాలలో వినాయకుని ఊరేగించి భక్తి శ్రద్ధలతో భక్తులకు ప్రసాదాలు పంచి ఘనంగా వినాయకుని నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి సంవత్సరం గూడెం వినాయక యూత్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని యువకులే ప్రధానంగా నిర్వహిస్తూ వినాయకుని కార్యక్రమాన్ని చేస్తున్నారు.అదేవిధంగా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా గూడెం నుండి వినాయకుని దింసా కోలాటాలతో ఊరేగించి గూడెం సెంటర్ లో ఉన్న వాగు వద్ద భక్తుల సమక్షంలో భారీ ఎత్తున బాణాసంచా కాల్చి వినాయకుని నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో గూడెం గ్రామానికి చెందిన గ్రామ పెద్దలు,మహిళలు యువకులు వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు పాల్గొన్నారు. అలాగే సమరత సేవ సంస్థ ఆధ్వర్యంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలను కార్యదర్శి లావణ్య ద్వారా సభ్యులు నిర్వహించారు. చవటపాడు గ్రామానికి చెందిన యువతీ యువకులు ఆడిన దింసా కార్యక్రమం పలువురిని విశేషంగా ఆకట్టుకుంది.గూడెం కొత్తవీధి సాక్షి విలేఖరి రామ్మోహన్,ఈనాడు విలేఖరి సురకత్తి లక్ష్మణ్ బాబు, వార్త విలేఖరి విజయ్,హ్యూమన్ రైట్స్ విలేఖరి రాజు,ఉత్తరప్రభ ఛానల్ రిపోర్టర్ గిరి ఆధ్వర్యంలో ఈ వినాయక నిమజ్జన కార్యక్రమం ఘనంగా జరిగింది.

# పారిశుద్ధ్య పనులు ముమ్మరం







**ముంచంగిపుట్టు, సెప్టెంబర్ 16**

మండలంలోని జోలపుట్టు పంచాయతీ కేంద్రంలో సర్పంచ్ దొర్ర నీలకంఠం ఆధ్వర్యంలో వీధులలో ఉన్న చెత్తను తొలగించి పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా చేపట్టారు. ఈ సందర్భంగా పంచాయతీ సర్పంచ్ దొర్ర నీలకంఠం పాత్రికేయులతో మాట్లాడుతూ సోమవారం పంచాయతీ కేంద్రంలో గల జోలపుట్టు గ్రామంలో మురికి కాలువలలో ఉన్న చెత్తను, బస్టాండ్ నుండి కాలినడక వంతెన వరకు ఉన్న ఇరువైపులా కూరుక్కుపోయిన చెత్తను ప్రోక్లిన్ సహాయంతో తొలగించి క్లోరినేషన్ చేపట్టినట్టు తెలిపారు. ఇవే కాకుండా పంచాయతీ కేంద్రం పరిధిలో ఆనుకుని ఉన్న చెత్త నిలువ ఉంచే రేకు షెడ్డు పరిసర ప్రాంతమంతా తుప్పలను, ఎదిగిన పిచ్చి మొక్కలను, చెత్తను తొలగించి, శుభ్రపరచి వాటిని మరమ్మతులు చేపట్టి షెడ్డును ఉపయోగించుకుంటామన్నారు. గ్రామంలో రహదారులపై నిలిచిన నీటిని తొలగించి దోమలు, ఈగలు వ్యాప్తి చెందకుండా బ్లీచింగ్ పౌడర్ వేయడం జరిగిందన్నారు. వర్షాకాలం కావడంతో అంటువ్యాధులు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక పారిశుద్ధ్య పనులు నిర్వహించడం జరిగిందన్నారు. ఇవే కాకుండా పంచాయితీ పరిధిలో గల అన్ని గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని, ఈ పారిశుద్ధ్య పనులు పంచాయతీ నిధులతో చేపట్టడం జరిగిందని సర్పంచ్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బజంగి భగత్ రామ్, మణి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

### మూలగరువు గ్రామాన్ని సందర్శించిన

## జనసేన పార్టీ నాయకులు డాక్టర్ వంపురి గంగులయ్య







**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, సెప్టెంబర్ 16**

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గూడెం కొత్తవీధి మండలం జీకే వీధి పంచాయతీ మూలగరువు గ్రామంలో కొండచరియాలు విరిగిపడి గ్రామంలో ప్రజలు తీవ్రంగా నష్టపోయారు అన్న విషయాన్ని తెలుసుకున్న జనసేన పార్టీ నాయకులు డాక్టర్ వంపురి గంగులయ్య సోమవారం స్థానిక జనసేన పార్టీ నాయకులతో కలిసి మూలగరువు గ్రామాన్ని సందర్శించారు. మూలగరువు గ్రామంలో జరిగిన వరద బీభత్సాన్ని చూసి ఆయన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇంతటి బీకర ప్రమాదం సంభవించిన ప్రజలు సురక్షితంగా ఉండటం నిజంగా అదృష్టమని ఆశ్చర్యాన్ని వ్యక్తపరుస్తూ బాధితులతో మాట్లాడారు. మూలగరువు గ్రామానికి ప్రజలకు శాశ్వత నివాసాలు సురక్షిత ప్రాంతంలో ఏర్పాటు చేయడం కొరకు ప్రభుత్వానికి జనసేన పార్టీ తరఫున నివేదిక పంపించడం జరుగుతుందని మూలగరువు గ్రామానికి ప్రజలకు ఎల్లప్పుడూ ప్రభుత్వం, అలాగే జనసేన పార్టీ అండగా ఉంటుందని ఎవరు అధైర్య పడవద్దు అని గ్రామస్తులకు ధైర్యాన్ని చెపుతూ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ అరకు పార్లమెంట్ వర్కింగ్ కమిటీ ఆర్గనైజింగ్ నెంబర్ గొర్లె వీర వెంకట్, జిల్లా కార్యదర్శి ఉల్లి సీతారాం, మండల జనసేన పార్టీ నాయకులు కొయ్యం బాలరాజు, పాడేరు ఐటి ఇంచార్జ్ సాలేబు అశోక్, జనసేన పార్టీ నాయకులు పొత్తూరు విష్ణుమూర్తి, టి రమేష్, సిద్దు, శివాజీ, కృష్ణమూర్తి, గాజుల శ్రీను, గడుతూరి పరమేష్,నాడల సత్యారావు, వెంకట్,గుండ్ల రఘువంశి, ఇతర జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ఒకే అరటి చెట్టుకు

# రెండు గెలలు

పెన్ పవర్ రిపోర్టర్ పెరట్లో అరటి చెట్టు





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, సెప్టెంబర్ 16:**

అరటి చెట్టుకు ఒక గెల రావటం సర్వసాధారణం.కానీ అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం దామనాపల్లి పంచాయతీ దొడ్డికొండ గ్రామానికి చెందిన పెన్ పవర్ విలేఖరి మాదిరి చంటిబాబు పెరట్లో అరటి చెట్టుకు రెండు గెలలు రావటం జరిగింది. దీంతో పలువురు ఆసక్తిగా దీన్ని తిలకిస్తున్నారు.

# చెట్టుకు ఊరి వేసుకుని యువకుడు మృతి



**కొయ్యూరు,పెన్ పవర్ సెప్టెంబర్ 16**

కొయ్యూరు మండలం బట్టపనుకుల గ్రామ శివారు లో ఒక యువకుడు జీడీ తోట లో చెట్టు కు ఊరి వేసుకుని ఒక యువకుడు మృతి చెందినట్టు ఎస్ ఐ రామకృష్ణ తెలిపారు. ఈ మేరకు ఎస్ఐ తెలిపిన వివరాలుఇలాఉన్నాయి.కొయ్యూరు మండలం బట్టపణుకుల దగ్గర లో నేషనల్ హైవే రోడ్డు నిర్మాణం నిమిత్తం అస్సాం రాష్టానికి చెందిన నాజీబుల్ హుస్సేన్ (18) అనే వ్యక్తి వచ్చి కొన్నాళ్ళుగా పనిచేస్తున్నట్టు తెలిపారు. సదరు వ్యక్తి గత మే నెలలో హైవే పనులకు వచ్చి తమ పనులు నిర్వహించుకున్న నేపథ్యంలో ఆ వ్యక్తి చెట్టు కు ఊరి వేసుకుని మరణించటానికి గల కారణం విచారించగా ప్రేమించిన అమ్మాయి తన ప్రేమను అంగీకరించడం లేదని దర్యాప్తు లో తెలిసిందని ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. కొయ్యూరు పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి శవాన్ని నర్సీపట్నం ఏరియా హాస్పిటల్ నందు పంచనామా, చేసి పోస్టుమార్టం నిర్వహించి శవాన్ని ఆతని బంధువులకు అప్పగించినట్టు ఎస్ ఐ రామకృష్ణ తెలిపారు.

## వైబి.పట్నంలో వైసీపీ నుండి టిడిపిలోకి చేరిన ముస్లిం కుటుంబాలు.....



**నాతవరం పెన్ పవర్ ( సెప్టెంబర్ 16)**

మండలంలో గల వైబి.పట్నం గ్రామానికి చెందిన షేక్ మహబూబ్,సుభాన్, షేక్ మీరా,షేక్ చాంద్,షేక్ అబ్బాస్,షేక్ అజిషా,షేక్ రబ్బాని ఏడు కుటుంబాలు టిడిపి సీనియర్ నాయకులు,మాజీ డిసిసిబి డైరెక్టర్ కూండ్రపు అప్పలనాయుడు, కొరుప్రోలు దొరబాబు,షేక్ నాగూర్ మీరా,షేక్ కదాన్, షేక్ అమీన్ సమక్షంలో టిడిపిలోకి చేరారు.వీరకి టిడిపి సీనియర్ నాయకులు మాజీ డిసిసిబి డైరెక్టర్ కూండ్రపు అప్పలనాయుడు తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అడుగుజాడల్లో నడిచేందుకు తామంతా టిడిపిలోకి చేరడం జరిగిందని,పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని అన్నారు.

